icicilombard.com Calculate your Car Insurance Premium in just 30-seconds
Year of manufacture: --Select Year-- Location: --Select Location-- Is your Car Model not listed? Click here
Car Model: --Select Model-- Renewal Month: --Select Month-- I agree to Terms and Conditions SUBMIT
Email: Mobile Number:



RummyCircle.com Get Rs. 500* Bonus PLAY RUMMY NOW REPLAY T&C*

# నాట్స్ సంబరాల ఫండ్ రైజింగ్ కు అద్భుత స్పందన

**Updated:** April 2, 2013



- ఒక్క రోజు లాస్ ఏంజిల్స్ లోనే 144,000 డాలర్ల నిధుల సేకరణ
- సంబరాల కోసం మేముసైతం అంటూ ముందుకొస్తున్న ప్రవాసాంధ్రులు

అమెరికాలో తెలుగువారిని ఒక్కటి చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం.. నాట్స్ నిర్వహించే తెలుగు సంబరాల్లో మేము సైతం అంటూ.. ప్రవాసాంధ్రులంతా ముందుకు వస్తున్నారు. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో సంబరాల కోసం ఏర్పాటు చేసిన ఫండ్ రైజింగ్.. ( నిధుల సేకరణ) కార్యక్రమానికి అద్భుత స్పందన లభించింది. నాట్స్ సంబరాల్లో పాల్గొనేందుకు లాస్ ఏంజిల్స్ లో తెలుగువాళ్లు ఎంతో ఉత్సాహం చూపించడంతో... ఒక్క రోజులోనే 144,000 డాలర్ల నిధులు సేకరించగలిగింది.. అమెరికాలోని వివిధ నగరాల్లో సంబరాల కోసం ఫండ్ రైజింగ్ కార్యక్రమం చేపడుతున్న నాట్స్ కు ప్రతి నగరంలో కూడా అద్భుతమైన స్పందన లభిస్తోంది.. ఈ సంబరాల్లో పాలు పంచుకునేందుకు తెలుగువారంతా మేము సైతం అని ముందుకు వస్తున్నారు. లాస్ ఏంజిల్స్ డాక్టర్ వీరయ్య చుండు, డాక్టర్ రవి
ఆలపాటితో పాటు.. నాట్స్ సభ్యులు కలిసి లాస్ ఏంజిల్స్ లోని హిల్టన్ ఇర్విన్ లో ఏర్పాటు చేసిన ఈ ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి తెలుగు వారైన ఐటీ నిపుణులు, వ్యాపారులు.. ఉద్యోగులు.. చాలా మంది విచ్చేసి నాట్స్ సంబరాలకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. భాషే రమ్యం.. సేవే మార్గమంటూ.. ఆవిర్భవించిన నాట్స్.. ఇప్పటివరకు చేపట్టిన సేవా కార్యక్రమాలు.. అమెరికాలో తెలుగు జాతికి అండగా నిలబడుతున్న వైనాన్ని నాట్స్ ప్రెసిడెంట్ రవి మాదాల వివరించారు.. ప్రత్యేకంగా నాట్స్ హెల్ప్ లైన్ గురించి రవి మాదల వివరించినప్పుడు... సభికుల నుంచి చప్పట్లతో నాట్స్ కు అభినందనలు తెలిపారు.

## జూలై 4 వతేదీ నుంచి 6వ తేదీ వరకు

డల్లాస్ లోని ఇర్వింగ్ కన్వన్షన్ హాలు వేదిక గా జరిగే... నాట్స్ సంబరాల్లో అమెరికాలో ఉండే తెలుగువారంతా పాల్గొనాలని రవి మాదల పిలుపునిచ్చారు. నాట్స్ సంబరాల్లో ఎంత అద్భుతంగా జరగబోతున్నాయనే దానిని నాట్స్ సంబరాల కన్వీనర్ శ్రీనివాస్ కోనేరు వివరించారు.. లాస్ ఏంజిల్స్ నుంచి నాట్స్ సంబరాలకు వచ్చిన మద్దతు అపూర్వమని... ఇంత పెద్ద ఎత్తున తెలుగు వారు నాట్స్ సంబరాల్లో పాల్గొనటంతో పాటు.. నాట్స్ లో భాగస్వాములు అయ్యేందుకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. సంబరాల్లో.. అతిధులు.. ప్రముఖులు.. వ్యాపార దిగ్గజాలతో.. నాట్స్ ఏర్పాటు చేసే చర్చావేదికలు.. వారితో జరిపే ముఖాముఖి కార్యక్రమాలు.. ప్రవాసాంధ్రులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాట్స్ ఫండ్ రైజింగ్ కమిటీ అధ్యక్షుడు వెంకట్ కొల్లి తెలిపారు. లాస్ ఏంజిల్స్ లో నాట్స్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి నాట్స్ జాయింట్ ట్రెజరర్ ప్రసాద్ పప్పు దేశి వివరించారు. లాస్ ఏంజిల్స్ లో తెలుగువారు నాట్స్ లో మేము సైతం అంటూ ముందుకు రావడం ఎంతో స్ఫూర్తినిచ్చిందని.. ఇదే ఉత్సాహంతో లాస్ ఏంజిల్స్ లో భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రసాద్ పప్పుదేశి హామీ ఇచ్చారు.
నాట్స్ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావడంలో నాట్స్ వాలంటీర్లతో పాటు స్థానిక తెలుగు సంఘాల మద్దతు కూడా ఎంతో ఉందని చందు నంగినేని అన్నారు. నాట్స్ ఎలాంటి కార్యక్రమాలతో ప్రవాసాంధ్రుల మనస్సు గెలుచుకుంటుందనేది క్రిష్ణ గోర్రిపాటి వివరించారు నాట్స్ సంబరాలకు భారీ విరాళాలు అందించిన లాస్ ఏంజిల్స్ చెందిన తెలుగు ప్రముఖుల్లో డాక్టర్ ప్రేమ్ రెడ్డి, రావు యలమంచిలి, డాక్టర్ వీరయ్య చుండు, కిషోర్ కంటమనేని, కుమార్ కోనేరు, డాక్టర్ క్రిష్ణ ప్రసాద్ సురపనేని, ప్రసాద్ పప్పుదేశీ ఉన్నారు. వీరితో పాటు.. నాట్స్ మద్దతు దారులు.. శ్రీనివాస్ కిల్లాడ, శ్రీధర్ అద్దంకి, సురేష్ అయినంపూడి, లక్ష్మి చిమట, శ్రీకాంత్ కచర్లకోట, ప్రవీణ్ యలమంచిలు కూడా సంబరాల కోసం మేము సైతమంటూ భారీగా విరాళాలిచ్చారు.

గిరి కల్లూరి, అన్నేరావు, వెనర్జి సుంకవల్లి, శ్రీహరి కొంక, శ్రీనివాస్ భీమినేని, లక్ష్మిచుండు, విజయభాస్కర్ నెక్కంటి, మధు బోడపాటి, కిషోర్ గరికపాటి, రామ్ యలమంచిలి, నందన్ పొట్లూరి, సురేష్ చిలుకూరి, హరి మాదాల, తిలక్ కడియాల, నరేంద్ర కవరతపు, శ్రీనివాస్ సూరి, శ్యామ్ గుమదాల, పండు చిమటా, చిన్నా పొన్నగంటి, శ్రీహరి అట్లూరి, వర్మ దంతలూరి, క్రిష్ణ మేడసాని, గౌతమ్ కటారి, క్రిష్ణ సామనూతల, సురేష్ దొమ్మేటిలు.. ఈ ఫండ్ రైజింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషించారు. శ్రీనివాస్ కిల్లాడ మెలోడీ గీతాలు ఈ కార్యక్రమంలో సభికులను అలరించాయి..




Introducing the new Inspiron™ 15. DELL 24x7 Support Pre-installed with Windows 8. Shop Now Beautiful. fast. fluid. Windows 8

The smartest way to save on your fuel bills! Powered by Citi. citibank Apply for an IndianOil Citibank Platinum Credit Card and save over 5% on ALL your fuel spends at IndianOil outlets*. *T&C apply
Please fill in your details, we will contact you shortly.
* All fields are mandatory
First Name | Last Name | Mobile Number | DD | MM | YYYY | City of Residence | Email ID | Salaried | Annual Income | Proceed >>
Privacy policy

telugu matrimony FROM BHARATMATRIMONY ఇది ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు ప్రాధాన్యతనిచ్చే మాట్రిమోనీ పోర్టల్. రిజిస్టర్ ఉచితం!

Replay RummyCircle.com Play Rummy Win Cash Prizes Get Rs. 500 Bonus* PLAY RUMMY NOW